సాక్షి

శ్రీసత్యసాయి జిల్లా

ఆదివారం । 5 । మే । 2024





అన్నా నమస్తే: జగన్‌ను చూసిన ఆనందంలో యువత

మరిన్ని ఫొటోలు 10లో ▶

పురం.. జనసాగరం

- సీఎం జగన్ సభకు వెల్లువలా జనం
- జగన్నినాదంతో మార్మోగిన హిందూపురం
- ఉదయం 10 గంటలకే ఇసుకేస్తే రాలనంత జనం
- జగన్ అభిమానుల తాకిడికి చిన్నబోయిన సూరీడు
- అధినేతకు ఘన స్వాగతం పలికిన నాయకులు
- కార్యకర్తలకు ఊపునిచ్చిన వైఎస్ జగన్ ప్రసంగం
- ఆద్యంతం ఈలలు వేస్తూ మద్దతు తెలిపిన జనం
- సంతోషంతో ఆడిపాడిన కార్యకర్తలు, ప్రజలు

ఎటు చూసినా జనం..అందరిలోనూ ఉరిమే ఉత్సాహం.. దిక్కులు పిక్కటిల్లేలా జగన్నినాదం.. దారులన్నీ ఒక్కటికాగా హిందూపురం జనసాగరమైంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం హిందూపురం రాగా, పట్టణం జనంతో పోటెత్తింది. జననేతపై జనానికి ఉన్న అభిమానం ముందు భగభగ మండే భానుడు సైతం చిన్నబోయాడు. జగనన్నను దగ్గరి నుంచి చూడాలన్న మహిళల అభిమానం ముందు.. బారికేడ్లు చెల్లాచెదురయ్యాయి. అభిమాన నేతను చూశామన్న ఆనందంతో చిన్నాపెద్దా ఆడిపాడుతూ... హిందూపురంలో ఫ్యాన్స్ గాలి ఎలా ఉంటుందో చాటి చెప్పారు.



చీమకూ సందులేదు: హిందూపురం అంబేడ్కర్ సర్కిల్‌లో సీఎం జగన్ బహిరంగసభలో పాల్గొన్న అశేష జనవాహినిలో ఓ భాగం (ఇన్‌సెట్) ప్రజలకు అభివాదం చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



ఆదరించండి : పురం ఎంపీ అభ్యర్థి శాంతమ్మను గెలిపించాలని కోరుతున్న వైఎస్ జగన్



ఆశీర్వదించండి : ఎమ్మెల్యే అభ్యర్థి టీఎన్ దీపికను అసెంబ్లీకి పంపాలని కోరుతున్న జగన్



ఆనందోత్సాహం: బహిరంగ సభలో యువతుల నృత్యం



జనం జెండా: వైఎస్సార్ సీపీ జెండాలతో మహిళలు



హమారా భయ్యా: జగన్ చిత్రాన్ని సెల్‌ఫోన్‌లో బంధిస్తూ..

సీఎం పర్యటన సాగిందిలా..

- ఉదయం 10.50 గంటలు: సీఎం వైఎస్ జగన్ పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి విమానాశ్రయం చేరుకున్నారు.
- 11 గంటలు : పుట్టపర్తి నుంచి హెలికాప్టర్‌లో హిందూపురం బయలుదేరారు.
- 11.25 గంటలు : హిందూపురంలోని ఎంజీఎం మైదానంలో హెలిప్యాడ్‌కు చేరుకున్నారు.
- 12 గంటలు : అంబేడ్కర్ సర్కిల్‌లో బహిరంగ సభ వద్దకు వచ్చారు
- 12.10 గంటలు : అశేష జనవాహినిని ఉద్దేశించి సీఎం జగన్ ప్రసంగం ప్రారంభించారు.
- 12.50 గంటలు : ప్రసంగం ముగించారు.
- 1.25 గంటలు : ఎంజీఎం మైదానం నుంచి హెలికాప్టర్‌లో పలమనేరు బయలుదేరి వెళ్లారు.

సైడ్‌లైట్స్

- సభాస్థలి వద్దకు సీఎం బస్సు రాగానే.. జై జగన్.. జైజై జగన్.. సీఎం.. సీఎం అంటూ అభిమానులు నినాదాలు చేశారు
- ఉదయం నుంచి హిందూపురం వీధులన్నీ వైఎస్సార్ సీపీ అభిమానులతో నిండిపోయాయి.
- సీఎం సభలో ఎంఐఎం పార్టీ నేతలు జెండాలు ఊపుతూ వైఎస్ జగన్‌కు మద్దతు పలికారు.
- జగన్ బస్సు పైకి చేరుకోగానే కేకలు, ఈలలతో సభా ప్రాంగణం మార్మోగింది. 'జై జగన్' నినాదాలతో 'పురం' దద్దరిల్లింది.
- మండుటెండను లెక్క చేయకుండా వృద్ధులు, మహిళలు చేయెత్తి జై కొడుతూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అభిమానం చాటుకున్నారు.
- యువతులు కూడా జగన్ పాటలకు నృత్యాలు చేస్తూ అందరిలోనూ ఉత్సాహం నింపారు.
- దూరంగా ఉన్న మిద్దెలపై నుంచి జనం జగన్ ప్రసంగం వింటూ కనిపించారు.
- జగన్, మేము వేరు కాదంటూ అభిమానులు, కార్యకర్తలు జగన్ మాస్కులతో సందడి చేశారు.
- సీఎం హెలిప్యాడ్ నుంచి బస్సులో బయలుదేరగానే దారిపొడవునా అభిమానులు దూరం నుంచే స్వాగతం పలుకుతూ కనిపించారు. వారికి సీఎం కూడా అభివాదం చేశారు. అభిమానులు ఎక్కడికక్కడ సీఎం ప్రయాణించే బస్సును నిలిపి జైజగన్ అంటూ నినదించారు.
- సీఎం ప్రయాణించిన బస్సు హెలిప్యాడ్ నుంచి అంబేడ్కర్ సర్కిల్ వరకూ 1.5 కిలోమీటర్ దూరం ప్రయాణించేందుకు 30 నిమిషాలు పట్టింది.

సాక్షి, పుట్టపర్తి

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాకతో శనివారం హిందూపురం మురిసి పోయింది. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా తరలిరాగా పట్టణం కిక్కిరిసింది. బస్టాండు వద్ద నుంచి అంబేడ్కర్ సర్కిల్ వరకు వీధులన్నీ జనంతో పోటెత్తాయి. అభిమానుల సందడితో 'పురం'లో విజయోత్సాహం కనిపించింది.

దారి పొడవునా అపూర్వ స్వాగతం..

పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి విమానాశ్రయం నుంచి సీఎం వైఎస్ జగన్ హెలికాప్టర్‌లో బయలుదేరి స్థానిక ఎంజీఎం క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అక్కడ వైఎస్సార్ సీపీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఎంజీఎం మైదానం నుంచి బస్సులో బయలుదేరిన వైఎస్ జగన్‌కు అభిమానులు దారిపొడవునా అపూర్వ స్వాగతం పలికారు. ఎండను సైతం లెక్కచేయకుండా రోడ్డుపైనే నిలబడి 'జై జగన్' అంటూ నినదించారు. కొందరు మహిళలు దూరం నుంచే సీఎం ప్రయాణించే బస్సుకు గుమ్మడికాయలతో దిష్టి తీశారు. అప్పటికే అంబేడ్కర్ సర్కిల్ నుంచి మేళాపురం సర్కిల్ వరకు.. మరోవైపు పరిగి బస్టాండ్ వరకు ఇసుకేస్తే రాలనంత జనంతో రహదారులన్నీ నిండిపోయాయి. సీఎం జగన్ స్థానిక అంబేడ్కర్ సర్కిల్ వద్దకు చేరుకోగానే అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు 'జై జగన్.. జై జై జగన్' అంటూ నినదించారు. మధ్యాహ్నం 12 గంటల వేళ ఎర్రటి ఎండలోనూ కట్టుకదలకుండా సీఎం ప్రసంగం విని తమ సంకల్పం ఎంత గొప్పదో చాటారు. సీఎం ప్రసంగం ఆద్యంతం ఈలలు వేస్తూ మద్దతు తెలిపారు. జగన్ ఫ్యాన్ చూపించగానే 'ఫ్యాన్స్' ఆనందంతో చిందులు వేశారు. సీఎం పర్యటన నేపథ్యంలో డీఐజీ అమ్మిరెడ్డి, ఎస్పీ మాధవరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బహిరంగ సభలో మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కేవీ ఉషశ్రీచరణ్, రాష్ట్ర తెలుగు అకాడమీ చైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి, ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ మంగమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్, హిందూపురం పార్లమెంటు అభ్యర్థి జె.శాంత, హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి టీఎన్ దీపిక, మడకశిర అభ్యర్థి ఈరలక్కప్ప, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘని, హిందూపురం మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్లు బలరామిరెడ్డి, జబీవుల్లా, నాయకులు కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, గుడ్డంపల్లి వేణురెడ్డి, మధుమతిరెడ్డి, కొటిపి హనుమంతరెడ్డి, జనార్దన్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, శ్రీరామిరెడ్డి, పట్టణ, మండల కన్వీనర్లు మన్సూర్, రాము, నారాయణస్వామి, కౌన్సిలర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, చిత్రంలో మంత్రులు పెద్దిరెడ్డి, ఉషశ్రీచరణ్, ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ మంగమ్మ, ఎంపీ అభ్యర్థి శాంతమ్మ, ఎమ్మెల్యే అభ్యర్థి టీఎన్ దీపిక తదితరులు

విమానాశ్రయంలోనూ ఘన స్వాగతం..

అంతకుముందు పుట్టపర్తి విమానాశ్రయంలో మంత్రి పెద్దిరెడ్డి, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్, పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి తదితరులు సీఎం జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

పేదల పక్షాన నిలిచింది జగనే



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ చరిత్రలో పేదల పక్షాన నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిలిచారు. ప్రస్తుతం ఆయన తనయుడు జగనన్న ఉన్నారు. పేదలందరి పక్షాన.. జగన్ ఒక్కరే పోరాటం చేస్తున్నారు. వైఎస్సార్ సీపీలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళలకు పెద్దపీట వేసి సామాజిక సమన్యాయం తీసుకొచ్చారు. జనం మెచ్చిన నేత జగనన్న. మరోసారి జగన్‌ను సీఎం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ పెద్ద కొడుకులా.. అండగా నిలిచారు. వైఎస్ జగన్ కోసం ప్రతి ఒక్కరూ.. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపునకు ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కాలని కోరుతున్నా.

– జె.శాంత, వైఎస్సార్ సీపీ హిందూపురం పార్లమెంటు అభ్యర్థి

బాలయ్యను సాగనంపుదాం



హిందూపురం నియోజకవర్గానికి చుట్టపుచూపుగా వచ్చే బాలకృష్ణను సాగనంపుదాం. స్థానికంగా ఉంటూ ప్రజా సమస్యల్లో ప్రతి ఒక్కరికీ తోడుంటా. నన్ను ఆశీర్వదించండి. జగనన్న గత ఐదేళ్లలో అమలు చేసిన పథకాలతో ప్రజల్లోకి వెళ్లి.. మరోసారి వైఎస్సార్ సీపీని గెలిపించుకుందాం. వైఎస్ జగన్ సీఎంగా ఉంటే సంక్షేమ పథకాలన్నీ ముంగిటకే వస్తాయి. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సమన్యాయం చేసింది జగన్ ఒక్కరేనని గర్వంగా చెప్పుకోవచ్చు. మహిళా సాధికారతకు జగన్ పెద్దపీట వేశారు. మహిళల అభివృద్ధికి ఎన్నో పథకాలు తీసుకొచ్చారు. జనరల్ స్థానాల్లో కూడా బీసీ మహిళలకు సీట్లు ఇచ్చారు. టీడీపీకి బీజేపీ, జనసేన తోడుగా వస్తున్నాయి. కానీ జగన్ సింహంలా సింగిల్ గానే బరిలో దిగుతున్నారు.

– టీఎన్ దీపిక, వైఎస్సార్‌సీపీ హిందూపురం అసెంబ్లీ అభ్యర్థి



అభిమాన సంద్రం: జగన్ బస్సు వెంట పరుగుతీస్తున్న అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు



జగన్ సైన్యం: బహిరంగ సభకు భారీగా తరలివచ్చిన జనం



మేమంతా సిద్ధం: జగన్ ఫ్లెక్సీతో యువత సందడి

జగనన్న వెంట నడుస్తాం

- హిందూపురంలో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం
- సీఎం సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

హిందూపురం: రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాటలో తాము నడిచేందుకు సిద్ధమయ్యామని పలువురు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. శనివారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా హిందూపురం రాగా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలాజీ మనోహర్, ఆ పార్టీ సీనియర్ నాయకులు ఆదిమూర్తి, అమానుల్లా తదితరులు 200 మంది కార్యకర్తలతో కలిసి వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి సీఎం జగన్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీలో చేరిన వారు మాట్లాడుతూ... హిందూపురంలో వైఎస్సార్ సీపీ గెలుపులే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్, వైఎస్సార్ సీపీ అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులు టీఎన్ దీపిక, శాంతమ్మ, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి, మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు, చిత్రంలో జిల్లా అధ్యక్షుడు నవీన్ నిశ్చల్

క్లుప్తంగా

సీఎం సభ విజయవంతం


నవీన్‌నిశ్చల్

హిందూపురం: ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఉదయం హిందూపురంలో నిర్వహించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభ విజయవంతమైందని, ఇందుకు కారకులైన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్ అన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలి రావడంపై హర్షం వ్యక్తం చేశారు.

నీటి టబ్బులో పడి చిన్నారి మృతి

చెన్నేకొత్తపల్లి: టబ్బులో ఆడుకుంటున్న ఓ చిన్నారి ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన మేరకు... చెన్నేకొత్తపల్లి మండలం యర్రజినన్నగారిపల్లి (కొండకింద పల్లి) గ్రామానికి చెందిన బొగ్గు మురళి, అరుణ దంపతులకు ఓ కుమార్తెతో పాటు 14 నెలల వయసున్న కుమారుడు ఉన్నారు. శనివారం వేసవి తాపం అధికంగా ఉండడంతో సాయంత్రం టబ్‌లో నీరు పోసి అందులో కుమారుడిని కూర్చొబెట్టి తల్లి ఆడించింది. ఈ క్రమంలోనే పనిపై చిన్నారిని టబ్‌లోనే వదిలేసి ఇంట్లోకి వెళ్లిన ఆమె బయటకు వచ్చి చూసే లోపు నీట మునిగి బాలుడు మృతి చెందాడు.



అభివృద్ధికి చిరునామా కదిరి

దేశంలోనే అతిపెద్ద మూడో తేరు..
మేలైన వేరుశనగ నూతన వంగడాలు..
విజయనగర సామ్రాజ్య వైభవానికి నిలువెత్తు సాక్ష్యంగా కదిరి ప్రాంతం నిలిచింది. ఇక్కడ వింతలు, విశేషాలు ఎన్నో ఉన్నాయి. వైఎస్సార్ సీపీ పాలనలో నియోజకవర్గంలోని అర్హులైన పేదలందరికీ నవరత్నాల ద్వారా సంక్షేమ ఫలాలు అందాయి. పేదల ఆర్థికాభివృద్ధికి బాటలుపడ్డాయి. రాజకీయంగానూ ఈ ప్రాంత వాసులు రాణించి ఉన్నత పదవులు అలంకరించారు.

- నవరత్నాలతో పేదలకు సాంత్వన
- నియోజకవర్గంలో రూ.కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు

కదిరి: వైఎస్సార్‌సీపీ పాలనలో కదిరి నియోజకవర్గం గణనీయమైన అభివృద్ధి సాధించింది. రహదారుల నిర్మాణానికి ఏకంగా రూ.843.41 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసింది. పల్లె పల్లెకూ రోడ్లు వేయించారు. అలాగే కదిరిలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ రూ.234 కోట్లతో బైపాస్ రోడ్డు ఏర్పాటు చేశారు. కదిరి పట్టణంలో కొత్తగా నాలుగు అర్బన్ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేయడంతో పాటు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో రూ.18 కోట్లు వెచ్చించి అదనపు భవనం నిర్మిస్తున్నారు. పట్టణంలోని వేమారెడ్డి కూడలి నుంచి రాయలసీమ సర్కిల్ వరకు ఆక్రమణలు తొలగించి రూ.6 కోట్లతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మించారు. అలాగే నూతనంగా పోలీస్‌స్టేషన్, మున్సిపల్, తహసిల్దార్ కార్యాలయాలను నిర్మించారు. కదిరిలోని ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కోనేరు పునర్నిర్మాణం చేశారు. చలపతి నాయుని సత్రం స్థానంలో అధునాతన భవంతిని నిర్మించి భక్తులకు అందుబాటులోకి తెచ్చారు.

- ప్రతి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు విలేజ్ క్లినిక్‌లు నిర్మించారు. ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాలు కట్టించారు. తలుపుల మండలంలో హంద్రీ–నీవా టన్నెల్ పనులు పూర్తి చేయించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుంది. దశాబ్దాలుగా గాండ్లపెంట మండల వాసులు ఎదుర్కొంటున్న నీటి సమస్యకు పరిష్కారం చూపుతూ హంద్రీ–నీవా జలాలు అందించేలా ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు డీపీఆర్ (డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు) సిద్ధం చేశారు. నియోజకవర్గంలోని అన్ని చెరువులనూ హంద్రీ–నీవా జలాలతో నింపారు.

'కదిరి' బరిలో 13 మంది


బీఎస్ మక్బూల్ అహమ్మద్, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి

కదిరి అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి 13 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. వైఎస్సార్‌సీపీ తరఫున బీఎస్ మక్బూల్ అహ్మద్, టీడీపీ కందికుంట వెంకటప్రసాద్, కాంగ్రెస్ తరఫున షానవాజ్, బీఎస్పీ వై రామచంద్ర, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా, రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియాతోపాటు స్వతంత్రులుగా ఏడుగురు బరిలో ఉన్నారు.

కదిరి నియోజకవర్గ స్వరూపం

నియోజకర్గాల పునర్విభజనకు ముందు కదిరి మున్సిపాలిటి, కదిరి రూరల్‌లో కొంత భాగం, తలుపుల, ముదిగుబ్బ, గాండ్లపెంటతో పాటు ఎన్‌పీ కుంట మండలాలు ఉండేవి. 2009లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో ముదిగుబ్బ మండలాన్ని ధర్మవరం నియోజకవర్గంలో చేర్చారు. ప్రస్తుతం కదిరి నియోజకవర్గంలో కదిరి మున్సిపాలిటీ, కదిరి రూరల్, తలుపుల, గాండ్లపెంట, ఎన్‌పీ కుంటతో పాటు గతంలో నల్లమాడ నియోజకవర్గంలో ఉన్న నల్లచెరువు, తనకల్లు మండలాలను చేర్చారు.

రాజకీయ నేపథ్యం...

కదిరి అసెంబ్లీ నియోజకవర్గం 1952లో ఏర్పడింది. 1962లో జరిగిన ఎన్నికల్లో ఎస్సీలకు రిజర్వ్ చేశారు. నియోజకవర్గం నుంచి ఎన్నికైన వారిలో మహమ్మద్ షాకీర్, నిజాంవలి మంత్రులుగా, కేవీ వేమారెడ్డి... అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేశారు. 1994లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ తరఫున జొన్నా సూర్యనారాయణ రికార్డు స్థాయిలో మెజారిటీ సాధించారు. 1999లో బీజేపీ అభ్యర్థి ఎంఎస్ పార్థసారథి, 2014 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున అత్తార్ చాంద్‌బాషా, 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున పీవీ సిద్దారెడ్డి విజయం సాధించారు.

ఓటర్ల వివరాలు



కదిరి నియోజకవర్గ ఓటర్లు	2,53,420
పురుష ఓటర్లు	1,24,650
మహిళ ఓటర్లు	1,24,650
ఇతరులు	8

చారిత్రక సంపదకు నెలవుగా...

- 1989లో గిన్నిస్‌బుక్‌లో చోటు సంపాదించుకున్న తిమ్మమ్మ మర్రిమాను ఎన్‌పీ కుంట మండలం గూటిబైలు గ్రామంలో ఉంది.
- గాండ్లపెంట మండలం కటారుపల్లిలో ప్రజాకవి యోగివేమన సమాధి ఉంది. 1480లో వేమన ఇక్కడ సమాధి అయినట్లు చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి.
- తలుపుల మండల పరిధిలో బట్రేపల్లి జలపాతం పర్యాటకులను విశేషంగా ఆట్టుకుంటోంది.
- తనకల్లు మండలంలో చెన్నరాయస్వామి గుడి ప్రాజెక్టు (సీజీ ప్రాజెక్టు) పరిధిలో 999 ఎకరాల భూమి సాగవుతోంది.
- సుమారు 540 టన్నుల బరువు, 37.5 అడుగుల ఎత్తు ఉన్న ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి రథం దేశంలోనే 3వ అతి పెద్దదిగా ఖ్యాతిగాంచింది.

రాష్ట్రానికే తలమానికంగా...

ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయానికి అనుబంధంగా ఉన్న వేరుశనగ పరిశోధన కేంద్రం రాష్ట్రానికే తలమానికంగా నిలిచింది. ఇక్కడి శాస్త్రవేత్తలు పరిశోధనల ద్వారా ఎన్నో రకాల వేరుశనగ వంగడాలను వ్యవసాయ రంగానికి పరిచయం చేశారు. కదిరి వేరుశనగ రకాలు దేశ వ్యాప్తంగా సాగులో ఉన్నాయి.

కదిరి నియోజకవర్గంలో వివిధ పథకాల ద్వారా అందిన లబ్ధి వివరాలు

పథకం	లబ్ధిదారుల సంఖ్య	లబ్ధి (రూ.కోట్లలో)
వైఎస్సార్ రైతు భరోసా	46,838	298.13
సున్నావడ్డీ పంటరుణాలు	39,199	14.32
వైఎస్సార్ పంటల బీమా	55,755	107.53
ఇన్‌పుట్ సబ్సిడీ	4,274	3.15
వైఎస్సార్ పెన్షన్ కానుక	44,645	686.16
జగనన్న చేదోడు (రూరల్)	4,695	13.21
వైఎస్సార్ ఆసరా (రూరల్)	3,354	100.73
వైఎస్సార్ సున్నావడ్డీ (రూరల్)	4,474	30.77
వైఎస్సార్ చేయూత (రూరల్)	19,597	130.32
వైఎస్సార్ బీమా	118	6.52
ఎస్‌హెచ్‌జీ బ్యాంకు లింకేజ్	3,675	655.62
వైఎస్సార్ ఆసరా (అర్బన్)	9,404	23.65
వైఎస్సార్ సున్నావడ్డీ (అర్బన్)	12,475	6.20
వైఎస్సార్ చేయూత (అర్బన్)	7,016	27.26
ఎస్‌హెచ్‌జీ బ్యాంకు లింకేజ్(అర్బన్)	7,920	236.92
జగనన్న తోడు (అర్బన్)	1,657	8.03
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	13,768	8.04
జగనన్న అమ్మ ఒడి	27,869	156.22
జగనన్న విద్యాకానుక	26,784	10.27
వైఎస్సార్ నేతన్న నేస్తం	488	5.39
జగనన్న వసతి దీవెన	7,339	27.91
జగనన్న విద్యాదీవెన	7,443	50.21
జగనన్న చేదోడు	1,847	6.76
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	3,425	9.82
వైఎస్సార్ కాపు నేస్తం	1,559	8.53
ఇమామ్,మౌజన్‌లకు	67	4.62
వైఎస్సార్ వాహన మిత్ర	1,483	5.05
అర్చకులకు	29	0.019
పేదలందరికీ ఇళ్లు	4,502	27.42

అర్హులందరికీ పోస్టల్ బ్యాలెట్

పుట్టపర్తి అర్బన్: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించినట్లు జిల్లా ఎన్నికల అధికారి అరుణ్ బాబు తెలిపారు. శనివారం పుట్టపర్తి నియోజకవర్గంలోని చిన్నపల్లి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఆయన సందర్శించి, మాట్లాడారు. జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించిన అన్ని శాఖల ఉద్యోగులు, సిబ్బంది ఏ నియోజకవర్గంలో పని చేస్తున్నారో ఆ నియోజకవర్గం కేంద్రంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవచ్చునన్నారు. పీఓలు, ఏపీఓలకు ఈ నెల 6 నుంచి రెండో విడత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తొలి విడత శిక్షణ కార్యక్రమం అనంతరం 250 మంది పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకున్నారన్నారు. కాగా, జనరల్ అబ్జర్వర్ అన్బుకుమార్ చిన్నపల్లి ఉన్నత పాఠశాలలోని ఫెసిలిటేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన వెంట పుట్టపర్తి ఆర్‌ఓ భాగ్యరేఖ, తహసీల్దార్ వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

సీఎంకు ఘన స్వాగతం

పుట్టపర్తి టౌన్: హిందూపురంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఉదయం పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి అపూర్వ స్వాగతం లభించింది. గన్నవరం విమానాశ్రయం నుంచి ఉదయం ప్రత్యేక విమానంలో ఆయన పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, సత్యసాయి సెంట్రల్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, వైఎస్సార్ సీపీ నాయకులు వడ్డె వేణుగోపాల్, విజయభాస్కర్ రెడ్డి, డాక్టర్ గోపాల్‌రెడ్డి, దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, నంబూలపూలకుంట జగన్‌మోహన్‌రెడ్డి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.


సీఎం వైఎస్ జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి


ఆర్‌జే రత్నాకర్‌రాజు


డాక్టర్ గోపాల్‌రెడ్డి

ఉపాధ్యాయుడి అనుమానాస్పద మృతి


మృతుడు రామాంజినేయులు

తాడిపత్రి: ఎన్నికల విధుల్లో భాగంగా శిక్షణకు వచ్చిన ఉపాధ్యాయుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. కుటుంబసభ్యులు తెలిపిన మేరకు... బొమ్మనహాళ్ మండలం చంద్రగిరి ప్రభుత్వ పాఠశాలలో ఎస్‌జీటీగా పనిచేస్తున్న మద్ద రామాంజినేయులు (55) ఉరవకొండలో నివాసముంటున్నారు. ఆయనకు భార్య మాలతి, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా తాడిపత్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి శుక్రవారం ఆయన హాజరయ్యారు. షుగర్ వ్యాధితో బాధపడుతున్న ఆయనకు రోజూ వేకువజామున వాకింగ్‌కు వెళ్లే అలవాటు ఉంది. ఈ నేపథ్యంలో శనివారం తెల్లవారుజామున కడప మార్గంలో వాకింగ్‌కు వెళ్లిన ఆయన శివాలయం వద్ద రహదారి పక్కన మృతదేహమై కనిపించారు. అటుగా వెళుతున్న వాహనదారులు గుర్తించి సమాచారం ఇవ్వడంతో రూరల్ పోలీసులు అక్కడకు చేరుకుని పరిశీలించారు. మృతికి కారణాలు తెలియాల్సి ఉంది.

కందికుంటకు బీసీలంటే చిన్న చూపు

- టీడీపీ బీసీ విభాగం నాయకుల ఆగ్రహం

తలుపుల: ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తలుపులలో టీడీపీ నిర్వహించిన ర్యాలీలో బీసీల పట్ల ఆ పార్టీ అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ వ్యవహరించిన తీరుపై టీడీపీ అనుబంధ బీసీ విభాగం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం టీడీపీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరాజు స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడారు. టీడీపీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీని తమదిగా భావించి బీసీలు ఎన్నో కష్టనష్టాలు అనుభవిస్తూ వచ్చారన్నారు. అయితే టీడీపీ పెద్దలు మాత్రం ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తూ బీసీలపై చిన్నచూపు చూస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తలుపులలో నిర్వహించిన బహిరంగ సభలో వేదికపైకి ఏ ఒక్క బీసీ నాయకుడిని పిలవకపోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. అగ్రకులాలకు చెందిన నాయకులకు కందికుంట వెంకటప్రసాద్ పెద్ద పీట వేస్తూ బీసీలను అవమానించడం బాధాకరమన్నారు. గంగరాజు మాట్లాడుతూ.. బీసీలంటే కేవలం ఓటు బ్యాంక్‌గానే టీడీపీ చూస్తోందని ధ్వజమెత్తారు. ఈ ఎన్నికల్లో బీసీల సత్తా ఏమిటో టీడీపీ నాయకులకు చూపిస్తామని హెచ్చరించారు. సమావేశంలో తాలూకా వాల్మీకి సంఘం అధ్యక్షుడు నరసింహులు, లక్కసముద్రం క్లస్టర్ టీడీపీ ఇన్‌చార్జ్ శ్రీనివాసులు, రమేష్, ఈశ్వరయ్య, విజయ్‌కుమార్, రమణ, నాయుడు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టీడీపీ బీసీ విభాగం నాయకులు

మద్యం రవాణాపై పటిష్ట నిఘా


సూచనలు చేస్తున్న సెబ్ డీసీ విజయశేఖర్

పెనుకొండ/హిందూపురం అర్బన్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉంటూ మద్యం అక్రమ రవాణాపై నిఘా పటిష్టం చేయాలని సెబ్ సిబ్బందిని ఆ విభాగం అనంతపురం డిప్యూటీ కమిషనర్ టి.విజయశేఖర్ ఆదేశించారు. పెనుకొండలోని సెబ్ కార్యాలయం, హిందూపురం పరిధిలోని తూమకుంట చెక్‌పోస్టును శనివారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. అనంతరం హిందూపురం సెబ్ కార్యాలయానికి చేరుకుని ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి ఇప్పటి వరకూ నమోదైన కేసులు వివరాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ... చెక్‌పోస్టులు, అనుమానిత రహదారులపై ప్రత్యేక నిఘా ఉంచడంతో పాటు గడ్డి వాములను క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. పాత నేరస్తులపై ప్రత్యేక దృష్టి ఉంచాలన్నారు. ఇప్పటి వరకూ 136 కేసులు నమోదు చేసి 298 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారన్నారు. 17,170 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు గుర్తు చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం రవాణా చేస్తున్న వారిపై 690 కేసులు నమోదు చేసామన్నారు. 1,064 కేసుల్లో 105 వాహనాలు సీజ్ చేసి, 363 మందిని బైండోవర్ చేసామన్నారు. సమావేశంలో సెబ్ సీఐలు శ్రీనివాసరెడ్డి, రాజశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సీఎంను కలిసిన రిటైర్డు పీఆర్ డీఈ



సీఎంను కలిసిన రిటైర్డు పీఆర్ డీఈ భాస్కర్‌రెడ్డి

పుట్టపర్తి: హిందూపురం ఎన్నికల ప్రచారం కోసం పుట్టపర్తి విమానాశ్రాయానికి వచ్చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని బుక్కపటా న్నికి చెందిన పార్టీ సీనియర్ నేత, రిటైర్డు పీఆర్ డీఈ రాచంరెడ్డి భాస్కర్‌రెడ్డి కలిశారు. సీఎంకు మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందించి పార్టీ విజయం కోసం కృషి చేస్తున్నట్లు ఆయన సీఎంకు తెలియజేశారు.

ఈవీఎంలపై అవగాహన

పుట్టపర్తి: బుక్కపట్నంలో శనివారం ఈవీఎంలపై వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, రిటైర్డు పీఆర్ డీఈ రాచంరెడ్డి భాస్కర్‌రెడ్డి,జిల్లా అగ్రీ అడ్వైజరీబోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి పార్టీ శ్రేణులకు ఈవీఎంల పనితీరుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు తల్లం మల్లికార్జున, నీలూరి ఈశ్వర్, డీలర్ నాగభూషణ, పసల తిరుపాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆదరించండి



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని రత్నాకర్ సతీమణిని కోరుతున్న అపర్ణారెడ్డి

పుట్టపర్తి రూరల్: అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీని ఆదరించాలని దుద్దుకుంట అపర్ణారెడ్డి జనంతో కలసి జగన్ నినాదం చేశారు. శనివారం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో 2.4 వార్డులలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డితోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. ప్రజాప్రతినిధులు వైఎస్సార్ సీపీ నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేడు బెంగళూరులో ఆత్మీయ సమావేశం

పెనుకొండ: బెంగళూరులో నివాసం ఉంటున్న పెనుకొండ నియోజకవర్గంలోని పెనుకొండ, సోమందేపల్లి, రొద్దం, గోరంట్ల, పరిగి వాసులతో రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖామంత్రి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్ ఆదివారం సమావేశం కానున్నారు. బెంగళూరులోని హొంగసముద్ర దగ్గర ఉన్న ఏపీఆర్ కన్వెన్షన్ హాల్‌లో సాయంత్రం 4 గంటలకు ఆత్మీయ సమావేశం జరగనుంది. ఈమేరకు మంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

సీఎం సభకు తరలిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు



హిందూపురం సభకు బయలుదేరుతున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

పెనుకొండ రూరల్: హిందూపురం పట్టణంలో శనివారం జరిగిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సభకు మండలానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. దుద్దేబండ, మావటూరు, గుట్టూరు, అడదాకులపల్లి, మావటూరు పంచాయతీ గ్రామాల నుంచి ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. సింగిల్ విండో అధ్యక్షుడు సల్లా సూర్య ప్రకాశ్‌రెడ్డి, వీరనారాయణరెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, కాంట్రాక్టర్ రాము, ముకుందరెడ్డి, వాల్మీకి రామాంజి, సుబ్బిరెడ్డి, పోతిరెడ్డి, ఎ.రాము తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన ఖాద్రీశుడి ఆలయం

కదిరి టౌన్: ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. కదిరి పరిసరాల ప్రాంతాల నుంచే కాకుండా కర్ణాటక, చిత్తూరు, కడప, అనంతపురం జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఖాద్రీశుడిని దర్శించుకున్నారు. అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి, అన్నదానం నిర్వహించారు. మహిళలు దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

వడదెబ్బతో వృద్ధురాలి మృతి

చెన్నేకొత్తపల్లి: మండల పరిధిలోని నాగసముద్రం గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలు ఎండల తీవ్రత తాళలేక శనివారం మృతి చెందింది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు.. దళితవాడకు చెందిన ముత్యాలమ్మ (70) ఎండ తీవ్రత తాళలేక మృతి చెందింది. మృతురాలికి ముగ్గురు కుమారులు ఉన్నారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ సుధారాణి ఓబుళేసు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముత్యాలమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

పుట్టపర్తిని కోనసీమగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



లోచర్లలో రోడ్డుషోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



రోడ్డుషోకు హాజరైన జనం

కొత్తచెరువు: కృష్ణా జలాలతో 193 చెరువులను నింపి నియోజకవర్గాన్ని కోనసీమగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం లోచర్లలో భారీ రోడ్ షో నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులు పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి రూ.3 నుంచి 6 లక్షల వరకూ లబ్ధి కలిగిందన్నారు.

ఇక్కడ దోచుకుని.. అక్కడ దాచుకుంటాడు..

మాజీ పల్లె రఘునాథరెడ్డి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి పుట్టపర్తిలో దోచుకుని అనంతపురంలో దాచుకున్నాడని ఎమ్మెల్యే విమర్శించారు. ఎన్నికలలో ఎలాగైన తన కోడలిని గెలిపించాలని ప్రశాంతమైన గ్రామాల్లో ఘర్షణలకు తెరలేపారని మండిపడ్డారు. చంద్రబాబే పల్లె నమ్మలేక ఆయన కోడలికి టికెట్ ఇచ్చారన్నారు. 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి తనతోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నారేపల్లి జగన్‌మోహన్‌రెడ్డి, మండల పరిశీలకుడు ఆవుటాల రమణారెడ్డి, నాయకులు రెడెప్పరెడ్డి, శంకర్, వైస్ ఎంపీపీ బోయ గంగరాజు, సర్పంచ్ నారాయణస్వామి, మాజీ సర్పంచ్‌లు అశోక్‌రెడ్డి, రాజారెడ్డి, లింగమయ్య, నాయకులు శంకర్‌రెడ్డి, డాబా శ్రీనివాసులురెడ్డి, సూరి, వెంకటేష్, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి ఓటేస్తే పథకాలు, అభివృద్ధి బంద్

పుట్టపర్తి అర్బన్: టీడీపీకి ఓటు వేస్తే సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఆగిపోయి వ్యవస్థలన్నీ జన్మభూమి కమిటీల చేతుల్లోకి వెళ్లి పోతాయని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పెడపల్లి, పెద్ద తండా, చిన్న తండాల్లో ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. వందలాది మంది నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న మరోసారి ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. చంద్రబాబుతో సంక్షేమం ఆగిపోయి రాష్ట్రం అధోగతి పాలవుతుందన్నారు. ఒక్క వలంటీర్ వ్యవస్థ లేకుంటేనే పింఛన్ తీసుకోలేక అవ్వాతాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జగనన్న ఆశీస్సులతో పుట్టపర్తి నియోజకవర్గంలో జాతీయ రహదారుల ఏర్పాటుతో నియోజక వర్గంలో పరిశ్రమలు వచ్చి యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. 193 చెరువులకు నీళ్ల వచ్చి ప్రతి ఎకరా సస్యశ్యామలమవుతుందన్నారు. ఎమ్మెల్యేగా మీ బిడ్డ శ్రీధర్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా బోయ శాంతను ఎన్నుకోవాలన్నారు. ఎంపీపీ ఏవి రమణారెడ్డి, జెడ్పీటీసీ లక్ష్మీనరసమ్మ, వైస్ ఎంపీపీ హనుమంత రెడ్డి, మండల కన్వీనర్ నరసారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ ఈశ్వరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మల్లిఖార్జున, నాయకులు యర్రాభాస్కర్, తిరుపాల్ నాయక్, కన్యాకుమారి, మోహన్‌నాయక్, ఆనంద్‌నాయక్, గారమిద్దె రవి, సతీష్‌రెడ్డి, హనుమంతరెడ్డి, వైస్ సర్పంచ్ శ్రీనివాసులు, నాగేశ్వరరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, ఆదెప్ప, తదితరులు ఉన్నారు.

సొంతగూటికి వైఎస్సార్‌సీపీ నేతలు



పార్టీలో చేరిన వారు ఎమ్మెల్యేను సత్కరిస్తున్న దృశ్యం

పుట్టపర్తి అర్బన్: ఇటీవల మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి బలవంతంతో టీడీపీలో చేరిన పలువురు పెడపల్లి పెద్ద తండా నాయకులు తిరిగి శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. పార్టీలో చేరిన వారు గారమిద్దె రవి, వసంత నాయక్ కుటుంబాలు ఉన్నాయి. కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు తిరుపాల్‌నాయక్, యర్రాభాస్కర్, రంగ్లా నాయక్, రామచంద్రనాయక్, రవినాయక్ తదితరులు ఉన్నారు.

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

పుట్టపర్తి టౌన్: విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని సెబ్ డిప్యూటీ కమిషనర్ విజయశేఖర్ సిబ్బందిని హెచ్చరించారు. శనివారం ఆయన స్థానిక సెబ్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చారు. సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, సీఐ కన్నయ్య సిబ్బంది పాల్గొన్నారు.

పుట్టపర్తి అభివృద్ధి కోసం శ్రీధర్‌రెడ్డిని గెలిపించుకుందాం



ప్రచారం నిర్వహిస్తున్న రాఘవరెడ్డి, నాయకులు

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుందామని నాయకులు ప్రజలను కోరారు. శనివారం సుబ్బరాయనిపల్లి, పెడపల్లిలో వైఎస్సార్‌సీపీ నేత, ఎమ్మెల్యే బావమరిది రాఘవరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, బోయ శాంతమ్మను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏవి రమణారెడ్డి, సొసైటీ అధ్యక్షురాలు ఉషారాణి, జేసీఎస్ కన్వీనర్ మల్లిఖార్జున, మెప్మా అధ్యక్షురాలు పుష్పలత, పరిశీలకులు మాధవరెడ్డి, ఫొటోసాయి మాజీ మండల కన్వీనర్ గంగాద్రి, నాయకులు సతీష్‌రెడ్డి, కన్యాకుమారి, నాగభూషణ, ఆనంద్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు జగనన్న పెద్దపీట

- మరో అవకాశమిస్తే మరింత వేగంగా సంక్షేమాభివృద్ధి
- గార్మెంట్స్ పరిశ్రమ మహిళలతో మంత్రి ఉషశ్రీచరణ్
- ఫ్యాను గుర్తుకు ఓటేయాలని పిలుపు



మాట్లాడుతున్న మంత్రి ఉషశ్రీ చరణ్



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో మంత్రి ఉషశ్రీచరణ్

పరిగి: 'మహిళలను మహారాణులుగా చేయాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పం. గడిచిన ఐదేళ్లలో మహిళా సాధికారతకు పెద్దపీట వేశారు' అని రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి, పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఉషశ్రీ చరణ్ తెలిపారు. మండలంలోని కాలువపల్లి, పరిగిలో ఉన్న టెక్స్‌పోర్టు టైక్స్‌టైల్స్, ఇండియన్ డిజైన్స్ గార్మెంట్స్ పరిశ్రమల ఆవరణంలో శనివారం మంత్రి ఉషశ్రీ పర్యటించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం మినహా మిగిలిన గత ప్రభుత్వాలన్నీ మహిళలను కేవలం వంటింటికే పరిమితం చేశాయని విమర్శించారు. తన పాదయాత్రలో మహిళల సాధక బాధకాలను స్వయంగా తెలుసుకున్న జగనన్న మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేశారన్నారు. చంద్రబాబు ఏమంచిని చేశాడో ఓసారి గుర్తు చేసుకోవాలన్నారు. ప్రజలకు మంచి చేసి ఉంటేనే తప్ప తనకు ఓటేయద్దని చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి కేవలం జగనన్న మాత్రమేనని గుర్తించాలన్నారు.

మహిళల రక్షణకు దిశ చట్టం

మహిళలు గతంలో అనేక విధాలుగా వేధింపులకు గురయ్యారని, తమ బాధలు చెప్పుకోవడానికి సైతం వీలు లేకుండా పోయిందని మంత్రి ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు. లైంగిక వేధింపులతో పాటు గృహ హింస బాధల నుంచి మహిళలను విముక్తి చేయాలన్న దృఢ సంకల్పంతోనే సీఎం వైఎస్ జగనన్న దిశ చట్టాన్ని రూపొందించారన్నారు. నేడు మహిళలు ఎలాంటి ఆపదలో ఉన్నా కేవలం ఒక్క ఫోన్ కాల్ లేదా మెసేజ్ ద్వారా సత్వరమే పోలీసుల రక్షణ పొందుతున్నారన్నారు.

టీడీపీ హామీలు నమ్మొద్దు

వైఎస్సార్‌సీపీ గత 59 నెలలుగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని అందరూ గుర్తించాలని మంత్రి ఉషశ్రీ చరణ్ తెలిపారు. ప్రస్తుతం టీడీపీ, జనసేన పార్టీలను ప్రజలెవ్వరూ నమ్మేస్థితిలో లేరన్నారు. వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా తదితర పథకాలన్నీ జగనన్న అమలు చేశారన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా టీడీపీ అండ్ కో హామీలను నమ్మొద్దని సూచించారు. మీ మద్దతు జగనన్నకు తెలియజేయడానికి 96120 96120కు డయల్ చేసి జగనన్నకు తోడుగా నిలబడాలని కోరారు. ఎవరెక్కువ మంచిని చేసి ఉంటే వారికే మీ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో తనతో పాటూ పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచులు లక్ష్మీదేవి, సాకమ్మ, ఎంపీటీసీ సభ్యులు మారుతీరెడ్డి, చంద్రారెడ్డి, లింగమ్మ, చిక్కన్న, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి డీవీ రమణ, జిల్లా కార్యదర్శి ప్రభాకర్, కోఆప్షన్ మెంబర్ సలీం, తదితరులు పాల్గొన్నారు. కాగా తమంతా జగనన్నను మరోసారి సీఎంగా చేసుకుంటామని, ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని మహిళలు ముక్తకంఠంతో తెలిపారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

పరిగి: మండలంలోని ఎర్రగుంట, పీ నరసాపురం తదితర గ్రామాల్లో పలువురు టీడీపీ, కాంగ్రెస్ పార్టీలను వీడి మంత్రి ఉషశ్రీచరణ్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. శనివారం మండల పర్యటనకు వచ్చిన మంత్రి ఉషశ్రీ సమక్షంలో ఎస్ ముద్దిరెడ్డిపల్లికి చెందిన దాదాపు 15 కుటుంబాలు, ఎర్రగుంటలో శ్రీరామప్ప, తిరుమలదేవరపల్లిలో ఆనందరెడ్డి కుటుంబాలు మంత్రి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకే పట్టంకట్టండి



పెనుకొండ: శ్రీరాములయ్య కాలనీలో నమూనా బ్యాలెట్‌తో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



గోరంట్ల: ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



గోనిపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

పెనుకొండ: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి ఉషశ్రీచరణ్‌కు ఓటేయాలని వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ బోయ నరసింహా, నగర పంచాయతీ వైస్ చైర్మన్ సునీల్ ప్రజలను కోరారు. శనివారం బోయగేరిలో నమూనా బ్యాలెట్‌తో ఓటు ఎలా వేయాలో ఓటర్లకు అవగాహన కల్పించారు. శ్రీరాములయ్య కాలనీలో వైఎస్సార్‌సీపీ నాయకుడు బోయ బాబు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే , ఎంపీ అభ్యర్థులు ఉషశ్రీచరణ్, శాంతమ్మలకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

గోరంట్ల: మండలంలోని 20 గ్రామ పంచాయతీల్లో శనివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి పేదల కోసం ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. తాజాగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రూపొందించిన ఎన్నికల మేనిఫెస్టోతో పేదలకు కలిగే ప్రయోజలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు.

పెనుకొండ రూరల్: మండలంలోని గోనిపేట, దుద్దేబండ, మావటూరు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన మంచిని వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకే రెండు ఓట్లను వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే , ఎంపీ అభ్యర్థులు ఉషశ్రీచరణ్, శాంతమ్మలను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రచారంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నాగలూరు బాబు, రామ్మోహన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, సుధాకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



వేమారెడ్డిపల్లి ఎన్నికల ప్రచారంలో కిషన్ రెడ్డి

ఓడీచెరువు: ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, బోయ శాంతమ్మను గెలిపించాలని దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తనయుడు కిషన్ రెడ్డి కోరారు.శెట్టివారిపల్లి, వేమారెడ్డి పల్లి,ఆకుతోటపల్లి, బాబాసాహెబ్ పల్లి, మారెవాండ్లపల్లిలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. మండల కన్వీనర్ రాజు నాయుడు, జెడ్పీటీసి కుర్లి దామోదర్ రెడ్డి, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షామీర్ భాషా, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆనంద రెడ్డి, సర్పంచు గోవిందు, ఎంపీటీసి రజితా వెంకటేశ్, డీలర్లు సూరి, రమేష్ నాయకులు సుధాకర్ రాయల్, బైరిశెట్టి, గోవింద రెడ్డి, జానీ భాషా, నారాయణప్ప, వీరాంజి, గౌస్ పీరా, భాస్కర్ రెడ్డి, చింతా క్రిష్టారెడ్డి, బయపరెడ్డి, రఘు తదితరులు పాల్గొన్నారు

నల్లమాడ: మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి పుట్టపర్తి ఎమ్మెల్యేగా దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని నాయకులు కోరారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కే. సూర్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం శీకివారిపల్లిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ ప్రసాద్, ఉప సర్పంచ్ గంగిరెడ్డి, నాయకులు యర్ర సూరి, చంద్రశేఖర్, బాబావలీ, షరీఫ్, చంద్రానాయక్, వెంకటేష్‌నాయక్, శ్రీరాములునాయక్, లక్ష్మేనాయక్ తదితరులు పాల్గొన్నారు.